Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 333 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 09 మే 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్


| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# పునర్విభజన చట్టంలో అమరావతి



- రాజధాని భూ కేటయింపులకు అనుమతి
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చ
- తీరప్రాంత ,రక్షణరంగ పరిశ్రమల రక్షణకు చర్యలు
- జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి
- అమరావతికి వచ్చిన మోడీకి కృతజ్ఞతలు
- ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు
- ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

**అమరావతి:** పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ- విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు. మరోవైపు, ప్రధాని నరేంద్రమోడీ ఏపీ టూర్ లో ప్రధాన వేదిక పై సీటింగ్ ఏర్పాటు- పై మంత్రి వర్గంలో చర్చకు వచ్చిందట.. కేంద్ర మంత్రులను ఒక వైపు.. ఏపీ మంత్రులను మరోపక్క కూర్చునేల ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్న సీఎం చంద్రబాబు. తన పక్కన డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సీట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందన్నారు.. మరోసారి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు..ఇక, జలవనరుల శాఖలో కంపెనీల చట్టం కింద జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది.



2లో..


## ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం

అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్

దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి

సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు



2లో..

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం

పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు

భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు

సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు

ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు

భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్




## ఏపీ మద్యం కుంభకోణం కేసు వివరాలివ్వండి

అమరావతి: ఏపీ మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ సిద్ధమవుతోంది. వేల కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో తరలించారనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగ ప్రవేశం చేసేందుకు చర్యలు చేపట్టింది. మద్యం కేసుకు సంబందించిన వివరాలను తమకు అందజేయాలని సిట్ చీఫ్, విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌కు ఈడీ లేఖ రాసింది.

> **ఏపీ మద్యం కుంభకోణం కేసును దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ సిద్ధమవుతోంది.**

మనీలాండరింగ్ నిరోధక చట్టం- 2002 ప్రకారం కేసు దర్యాప్తు చేస్తామని ఈడీ లేఖలో పేర్కొంది.మద్యం కుంభకోణంపై సీఐడి అధికారులు నమోదు చేసిన 21/2024 ఎఫ్ఐఆర్‌కి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ కోరింది. సీఐడి నమోదు చేసిన ఎఫ్ఐఆర్ సర్టిఫైడ్ కాపీ ఇవ్వాలని లేఖలో తెలిపింది. ఈ కేసుతో సంబంధం ఉందని ఇప్పటివరకు దర్యాప్తు అధికారులు గుర్తించిన వారి బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోరింది.

ఇప్పటివరకుఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు, రిమాండ్ రిపోర్టులు తమకు అందజేయాలని కోరింది. ఈ కేసులో అరెస్టయిన నిందితులపై అభియోగపత్రం నమోదు చేస్తే వాటి కాపీలను సైతం ఇవ్వాలని లేఖలో కోరింది.

## అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

### 109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక



**హైదరాబాద్:** ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంత మంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు-, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి.

ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.




2లో..

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన

ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు

కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి

## మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

అప్పడే ఏడాది పూర్తి చేసుకున్న కూటమి

కళ్లు మూసి తెరిచే లోగా మూడేళ్లు పూర్తవుతాయి

ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది

పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్

మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం..

2లో..



# ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు– పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు–వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్యా ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ ÷–టస్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

న్యూఢిల్లీ: భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు– భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ–9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు– విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మోర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు–, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు– పాకిస్థాన్ ప్రకటించింది.

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

ఖమ్మం: ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు– ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు– ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైౖ విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు– చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ– వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ–వర్ సెంటర్ ఏర్పాటు– చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు– చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు– చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు– చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు–లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు–లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎసౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

న్యూఢిల్లీ: భారత్–పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చీ రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు– తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్–పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్–పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు–వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన




తిరుపతి: ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు– దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ– యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు– స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు– చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ– ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ– పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు–కు అన్ని రకాలుగా తోడ్పాటు– అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు– చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట–కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

హైదరాబాద్: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు–కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ–ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు– ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మీతోపాటు– పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.


# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

**హైదరాబాద్:** అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు– తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది.

కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు.

# పౌరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా



న్యూఢిల్లీ:పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు– విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు. ముంబై సహా భారత్ లో జరిగిన పలు దాడులపై పాక్ హస్తం ఉందన్నారు. ఉగ్రవాదుల డిఎన్ఎ రికార్డులు, వారి అడ్రస్సులు పాక్‌కు అందించామని.. కానీ పాకిస్తాన్ ఏ అంశంలోనూ స్పందించేదని పేర్కొన్నారు. పాక్ ఏ తీవ్రతతో దాడి చేసిందో అదే తీవ్రతతో ప్రతిదాడి చేశామన్నారు. ఉగ్రసంస్థ గురించి ఐరాసకు పూర్తి సమాచారం ఇచ్చామని తెలిపారు.

# మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

అమరావతి: మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి.. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం.. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు..వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ–, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ–, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీ–సీలతో పాటు– ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. నాడు–నేడు లేదు. ఇంగ్లీష్ మీడియం లేదు... పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు.. గవర్నమెంట్ బడులు రివర్స్‌లోకి వెళ్లాయి.. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటు–ంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి అన్నారు వైఎస్ జగన్.. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు 700 కోట్లు–, అలా ఏటా 2800 కోట్లు–, వసతి దీవెన కింద మరో 1100 కోట్లు– ఇవ్వాలి.. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది 3900 కోట్లకు బదులు 700 కోట్లు– మాత్రమే ఇచ్చాడు.. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు. దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం.. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు 300 కోట్లు– కావాలి. రూపాయి ఇవ్వలేదు.. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది.. రైతులకు ఏ పంటకూ గిట్టు–బాటు– ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో 2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం.. ఇప్పుడు విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# పివోకే స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే

శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్

సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు.

# కోరం లేక వీగిపోయిన అవిశ్వాసం...!







**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 8-:**

నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం తీర్మానం వీగిపోయింది. గురువారం పట్టణంలోని నందికొట్కూరు మున్సిపాలిటీలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం సమావేశం ప్రత్యేక అధికారి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ , ప్రొసిడింగ్ ఆఫీసర్ ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి నిర్వహించారు. ఉదయం 11గంటలకు చైర్మన్ సుధాకర్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. అయన తరుపున 8మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. అనంతరం ఉదయం 11.25 నిముషాలకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తన వర్గం కౌన్సిలర్లు 15 మందిని వెంట తీసుకోని సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎంపీ వర్గంలోని కౌన్సిలర్ హమీద్ మియ్యా ఎమ్మెల్యే వర్గానికి మద్దతుగా హాజరయ్యారు. చైర్మన్ తో కలుపుకొని 17 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం సమావేశానికి హాజరయ్యారు. సమావేశం జరుపడానికి 20మంది కోరం కావాల్సి ఉండగా 17మంది కౌన్సిలర్లు ఉండడంతో సమావేశం 30నిముషాలు వాయిదా వేస్తూ ఆర్డీఓ ప్రకటించింది. కోరంకు కావలసిన సభ్యులు ఇద్దరు అవసరం వచ్చింది. కానీ 30నిముషాలు గడచిపోయిన సభ్యులు ఇద్దరు హాజరు కాలేదు.దీనితో అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని ఆర్డీఓ సమావేశాన్ని ముగించారు.సమావేశం నుంచి బయటకు వచ్చిన చైర్మన్ సుధాకర్ రెడ్డి మీడియాతో మున్సిపాలిటీని దోచుకోవడానికే అవిశ్వాసం పెట్టారని, అవినీతి అధికారులను ఎవరిని కూడా వదలమన్నారు. త్వరలో అలాంటి అధికారులను ఇంటికి పంపిస్తామన్నారు. అవినీతి ఓడిందని నిజాయితీ గెలిచిందన్నారు. చైర్మన్ పై అవిశ్వాసం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో 144సెక్షన్ అమలు చేశారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సీఐ సుబ్రమణ్యం, ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి లు గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నందికొట్కూరు తహసీల్దార్ శ్రీనివాసులు, కమీషనర్ బేబీ, మేనేజర్ సుప్రూ లత, ఆర్వో మధుసూదన్ బాబు, ఎసై లు చంద్రశేఖర్, ఓబులేసు, తిరుపాలు, సురేష్, నారాయణ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**ఉత్కంఠలా మారిన నందికొట్కూరు**

**మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వద్ద భారీ బందోబస్త్.**

**ప్రత్యేక అధికారి జేసీ ఆధ్వర్యంలో అవిశ్వాసం సమావేశం.**

# ఎమ్మెల్యేకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆహ్వాన పత్రిక

**- ఎమ్మెల్యే మాండ్ర ను సన్మానించిన ఆలయ ఈవో**





నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 8 -: మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే, నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి లకు

ఆహ్వాన పత్రిక అందజేసినట్లు ఆలయ ఈవో ఏడి వెంకటరమణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ,నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి లను మర్యాదపూర్వం కలిసి పూలమాలవేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, కడుమూరు గోవర్ధన్ రెడ్డి, పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# పాక్‌తో సరిహద్దుల వద్ద ట్టి నిఘా రాజస్థాన్ సరిహద్దు మూసివేత



## వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పూర్, బికనేర్, కిషన్‌ఘర్

విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల్ల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.

ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

ఉత్తేజిత దినపత్రిక





# సీతాఫలం తింటే గుండెకి మంచిదా..

శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.



గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.

క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

# జపనీస్ బనానా డైట్..



జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట.. బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది.దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.










ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హెూల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

# అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత













రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.

ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.


# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..





పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు రాలే సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు



ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.



కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.



ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!



ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.



జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మఠర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉడికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.



పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.



శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది.



టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.

# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.





జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.





ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్టికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.

## సమ్మెకు సిద్ధమైన మున్సిపల్ ఉద్యోగులు..

ఏపీ: మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసులు ఇచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు మంగళవారం పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మరోవైపు గతేడాది కూడా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రులతో జరిపిన చర్చలు సఫలం కావటంతో అప్పట్లో సమ్మె విరమించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20వ తేదీ నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ గౌడ్‌కు మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమ్మె నోటీసులు ఇచ్చారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. అలాగే మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు.

మరోవైపు 2024లోనూ ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. సమాన పనికి సమాన వేతనం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ అప్పట్లో సమ్మె బాట పట్టారు. అనంతరం ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావటంతో సమ్మె విరమించారు. కార్మికుల కొన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు అప్పటి వైసీపీ సర్కారు అంగీకరించింది. రూ.15వేల జీతంతో పాటుగా హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి 21 వేలు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది.

అలాగే జీతం పెంపుదల సమయంలో కనీస వేతనాన్ని 21 వేలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చింది. ఇక సమ్మెకాలంలో జీతం, కేసుల ఉపసంహరణకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోతే అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు పెంచుతామని హామీ ఇస్తారు. దీంతో అప్పట్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను విరమించుకున్నారు. అయితే తాజాగా మరోసారి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వటం ప్రాధాన్యం సంతరించుకుంది. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో పాటుగా పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం నోటీసులు ఇచ్చింది. మరోవైపు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపే ఆలోచనలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

## తిరుమల పవిత్రతను కాపాడేలా..

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. తిరుమల పవిత్రతను కాపాడుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారు నెలవైన ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకూడదని నిర్ణయించింది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బుధవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించకూడదని టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించింది. మరోవైపు తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఉన్న ఏపీ టూరిజం అథారిటీకి చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏలోని తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయించేందుకు టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే తిరుపతి రూరల్ మండలంలోని సర్వే నెం.604లో ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ మండలంలోని సర్వే నెంబర్ 588-ఏలోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీటీడీ కోరింది.

### తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. మంగళవారం రోజున తిరుమల శ్రీవారి సర్వదర్శనం కోసం ఆరు గంటలు సమయం పట్టింది. మంగళవారం 69,214 మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. 26,599 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కానుకల ద్వారా శ్రీవారి హుండీకి మంగళవారం రూ. 3.27 కోట్ల ఆదాయం వచ్చినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు వేసవి సెలవులు, వీకెండ్ కావటంతో గత రెండు మూడు రోజులుగా తిరుమల శ్రీవారి దర్శనానికి అధిక సమయం పట్టిన సంగతి తెలిసిందే. ఇక వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల విషయంలోనూ మే నుంచి టీటీడీ మార్పులు చేసిన సంగతి తెలిసిందే.

# హైకోర్టులో ఏబీ వెంకటేశ్వరరావుకు భారీ ఊరట..

ఏపీ: రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట లభించింది. నిఘా పరికరాల కొనుగోలు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసును, ఛార్జ్ షీట్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆయనపై కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ జరిపిన కోర్టు తీర్పును వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో భారీ ఊరట దక్కింది. గతంలో ఆయనపై నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు, ఏసీబీ కోర్టులో వేసిన ఛార్జ్ షీట్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇప్పటికే ఈ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టులో జరుగుతున్న విచారణను కూడా హైకోర్టు నిలిపివేసింది. గత ప్రభుత్వం నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంపై కేసు నమోదు చేసి.. ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆయన హైకోర్టు, సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

2014-2019లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. ఏబీ వెంకటేశ్వరరావు ఇంటిలిజెన్స్ చీఫ్‌గా

### జగన్ హయాంలో కేసుపై కీలక ఆదేశాలు

ఉన్నారు. అయితే ఆ సమయంలో భద్రతా పరికరాల కొనుగోలు టెండర్ వ్యవహారంలో అక్రమాలు జరిగాయని గత ప్రభుత్వ హయాంలో 2021 మార్చిలో ఏసీబీ ఆయనపై కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలని వెంకటేశ్వరరావు 2022లో ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. భద్రతా పరికరాల కొనుగోలు ప్రక్రియను అప్పటి డీజీపీ ప్రారంభించారని.. కొనుగోలు కమిటీ, సాంకేతిక కమిటీలను కూడా డీజీపీనే ఏర్పాటు చేశారని కోర్టులో విచారణ సందర్భంగా వెంకటేశ్వరరావు తరఫు లాయర్ సీనియర్ వాదనలు వినిపించారు.

పిటిషనర్ ఏబీ వెంకటేశ్వరరావు ఆయా కమిటీల్లో సీనియర్ అధికారుల పేర్లను మాత్రమే సూచించారని.. కమిటీల నిర్ణయాలను ప్రభావితం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు అన్నారు. భద్రతా పరికరాల కొనుగోలుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని.. అలాంటప్పుడు అనుచిత లబ్ధి పొందారన్న ప్రశ్నే ఉత్పన్నం కాదని కోర్టుకు వివరించారు. టెండర్ కార్యకలాపాల సేవలు అందించినందుకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్



ఇండియా లిమిటెడ్ (ఎస్‌టీసీఐఎల్)కు ప్రభుత్వం చెల్లించిన రూ.10 లక్షలను కూడా ఆ సంస్థ వెనక్కి ఇచ్చిందని కోర్టుకు తెలిపారు. టెండర్ కోసం ఖర్చు చేసిన ప్రతి పైసాను రాబట్టారని.. చివరికి ఆ టెండర్‌ను అప్పటి డీజీపీ రద్దు చేశారన్నారు.

ఇజ్రాయెల్ సంస్థకు వెంకటేశ్వరరావు కుమారుడికి చెందిన ఆకాశం అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్ సంస్థ అనుబంధంగా పనిచేస్తోందన్న ఏసీబీ ఆరోపణలు సరికాదన్నారు. తెలంగాణ, ఏపీల్లో తమకు ఎలాంటి అనుబంధ సంస్థలు లేవని ఇజ్రాయెల్ కంపెనీ స్పష్టం చేసిందని కోర్టుకు తెలిపారు. కాబట్టి వెంకటేశ్వరరావు కుమారుడి సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణ సరికాదన్నారు. వెంకటేశ్వరరావు చర్యల వల్ల ప్రభుత్వ ఆస్తికి ఎలాంటి నష్టం జరగలేదని.. కాబట్టి ఆయనపై నేరపూరిత దుష్ప్రవర్తన కింద కేసు నమోదు చేయడం సరికాదన్నారు. ఈ కేసు విషయంలో ఎవరితో కలిసి పిటిషనర్ నేరపూర్వక కుట్ర చేశారో ఏసీబీ వెల్లడించలేకపోయిందని.. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్‌ను కొట్టేయాలని కోరారు. అలాగే ఏసీబీ తరఫు లాయర్ కూడా వాదనలు వినిపించగా.. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తీర్పును వెల్లడించింది.

# కొత్తగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్..

విజయవాడ: మెట్రో రైలు ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ కోసం సలహా సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుందని భావిస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మరో ముందడుగు వేసింది. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16పై రద్దీగా ఉండే ప్రాంతంలో.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు సంబంధించి డీపీఆర్ తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సలహా సంస్థల నుంచి కోరింది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ నెల 14 వరకు బిడ్లు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరుస్తారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి కూడా టెండర్ పిలిచారు.

విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. మొదటి కారిడార్ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు, రెండవ కారిడార్ పెనమలూరు నుండి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. ఈ మేరకు విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి జాతీయ రహదారుల సంస్థ మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు కూడా వెళ్లనుంది. అయితే దీని కోసం రెండు వేర్వేరు బ్రిడ్జిలు నిర్మిస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని.. ఉమ్మడిగా 4.7 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు పైన మెట్రో రైలుకు, కింద వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు అంటున్నారు.

ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి అయ్యే ఖర్చును భరిస్తాయి. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ డీపీఆర్ తయారీ కోసం బిడ్లను ఆహ్వానించారు.. ఈమేరకు ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేస్తుంది. కార్యకలాపాల కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి టెండర్ పిలిచారు. ఎంపికైన సలహా సంస్థ నాలుగేళ్ల పాటు సేవలు అందిస్తుంది.. దీని కోసం రూ.205 కోట్లతో బిడ్లు పిలిచారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లను తెరుస్తారు.. ప్రీబిడ్ సమావేశాన్ని 12న నిర్వహిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. ఇటు విశాఖ పట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశారు.. బిడ్ల వరకు ముందడుగు పడింది.

## ఎన్ని యుద్ధాలు చేసినా నా కొడుకును తెచ్చివ్వలేరుగా..



ఏపీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ బదులు తీర్చుకుంది. ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించేలా విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మంగళవారం అర్ధరాత్రి దాడులు చేసింది. భారతదేశం తీసుకున్న చర్యకు అంతర్జాతీయ సమాజం నుంచి కూడా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా కావలి వాసి మధుసూదన్ కుటుంబసభ్యులు ఆపరేషన్ సిందూర్ మీద స్పందించారు. ఉగ్రవాదులు అనే వారు లేకుండా చేయాలని కోరారు.

ఆపరేషన్ సిందూర్.. పాక్ ఉగ్రమూకల వెన్నులో వణుకు పుట్టించేలా.. భారతదేశ సైనికుల ధైర్యసాహసాలను, సత్తాను ప్రపంచానికి చాటిన తరుణం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ గడ్డ మీదకు ప్రవేశించి.. అక్కడున్న ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన సైనికుల సాహసాన్ని, ధైర్యాన్ని యావత్ భారతావని వేన్నోళ్లా కొనియాడుతోంది. కశ్మీర్ అందాలను చూడటానికి వెళ్లిన అమాయక పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూకలకు సరైన సమాధానం చెప్పిందని అభినందిస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలు కూడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో ఏపీకి చెందిన వ్యక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అందులో నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ కూడా ఉన్నారు.

ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం ప్రతీకార చర్యలపై మధుసూదన్ కుటుంబ సభ్యులు స్పందించారు. ఈ చర్యను స్వాగతించిన మధుసూదన్ కుటుంబసభ్యులు.. ఉగ్రవాదుల చేతిలో మరో ప్రాణం పోకుండా.. ఉగ్రవాదులు అనేవారు లేకుండా గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్ని యుద్ధాలు చేసినా పోయిన తన కొడుకును తిరిగి తెచ్చివ్వలేరంటూ మధుసూదన్ తల్లి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. తనలా మరో తల్లి కడుపు కోతకు గురికాకుండా ఉగ్రవాదులను అంతం చేయాలని కోరుకున్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న అన్నను కోల్పోయామని మధుసూదన్ సోదరి విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ తమ కుటుంబానికి ఊరట కలిగిస్తోందని అన్నారు. అమాయక పర్యాటకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్‌రావు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసేవారు. వేసవి సెలవులు కావటంతో కశ్మీర్ అందాలను చూద్దామని పహల్గాం వెళ్లారు. అయితే అనుకోకుండా జరిగిన ఉగ్ర దాడిలో మధుసూదన్ ప్రాణాలు కోల్పోయారు. కావలిలోని కుమ్మరవీధిలో మధుసూదన్ తల్లిదండ్రులు తిరుపాల్, పద్మావతి నివాసముంటున్నారు. మధుసూదన్12 ఏళ్ల క్రితమే బెంగళూరులో స్థిరపడ్డారు. మరోవైపు మధుసూదన్‌తో పాటుగా విశాఖపట్నానికి చెందిన చంద్రమౌళి కూడా పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయారు.

# ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి బిగ్ షాక్..

ఆంధ్రప్రదేశ్: సీనియస్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సంబంధించి.. హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పూర్తిగా పక్కన పెట్టింది. మూడు నెలల్లో మరోసారి విచారణ జరపాలని.. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ఈ విచారణ చేయాలని ఆదేశించింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేయగా.. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు సీబీఐ కోర్టు మంగళవారం శిక్ష విధించింది. గాలి జనార్ధనరెడ్డితో పాటు బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించారు. రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా వేశారు. ఈ మేరకు కోర్టు ప్రధాన నిందితులకు శిక్ష ఖరారు చేసింది. గాలి జనార్ధనరెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. రాజగోపాల్ ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అదనంగా శిక్ష పడింది. ఆయనకు అదనంగా 4 ఏళ్లు జైలు, రూ.2 వేలు జరిమానా విధించారు. జరిమానా కట్టకపోతే ఆరు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని కోర్టు తెలిపింది. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. అన్ని శిక్షలు ఒకేసారి అమలవుతాయని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇదివరకే జైలులో గడిపిన కాలాన్ని శిక్ష నుండి తగ్గిస్తారు.

కర్ణాటక, అనంతపురం సరిహద్దుల్లో ఐరన్ ఓర్‌ను ఇష్టం వచ్చినట్లుగా తవ్వేసి ఎగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దులను కూడా చెరిపేశారని సీబీఐ కేసులు నమోదు చేసింది. 2009లో సీబీఐ ఈ వ్యవహారంలో విచారణ చేపట్టగా.. అప్పటి సీబీఐ జేడీ లక్ష్మినారాయణ గాలి జనార్ధన్ రెడ్డిని బళ్లారి నుంచి అరెస్టు చేసి తీసుకువచ్చారు. దాదాపు రెండేళ్లకుపైగా జైల్లో ఉన్న తర్వాత గాలి జనార్ధన్ రెడ్డికి బెయిల్ వచ్చింది. గనుల దోపిడీ జరిగిన సమయంలో మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ఈ కేసు నుంచి బయటపడ్డారు. ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. అలాగే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందంను కూడా నిర్దోషిగా విడుదల చేసింది. మరో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని గతంలోనే హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. తాజాగా సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి 95 హెక్టార్ల ఇనుప ఖనిజం గనులను లీజుకు కేటాయిస్తూ 2007 జూన్ 18న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇనుప ఖనిజం తవ్వకాలు, రవాణా, అమ్మకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009 డిసెంబరు 7న ఐపీసీ, అవినీతి నిరోధక చట్టం, అటవీ, గనులు-ఖనిజాల చట్టాల కింద సీబీఐ కేసు నమోదు చేసింది. లీజుల కేటాయింపులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాస్ రెడ్డికి అప్పటి గనుల శాఖ



మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ కార్యదర్శులుగా చేసిన కృపానందం, శ్రీలక్ష్మి, డైరెక్టర్ రాజగోపాల్, లింగారెడ్డి సహకరించినట్లు సీబీఐ ఆరోపించింది.

ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి, రాజగోపాల్, అలీఖాన్‌ను సీబీఐ అరెస్టు చేసింది. సుమారు రెండేళ్ల దర్యాప్తు తర్వాత 2011 డిసెంబరులో సీబీఐ మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ తర్వాత 2012 మార్చిలో శ్రీలక్ష్మిపై, 2013లో అలీఖాన్‌పై అనుబంధ ఛార్జిషీట్లు దాఖలు చేసింది. సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని మొదటి ఛార్జిషీట్‌లో సాక్షులుగా పేర్కొన్న సీబీఐ, ఆ తర్వాత వారిద్దరూ నిందితులేనని తేల్చి 2014లో ఏప్రిల్‌లో తుది ఛార్జిషీట్ వేసింది. ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిపై కేసును 2022లో తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ వేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. తాజాగా కోర్టు హైకోర్టు తీర్పును పక్కన పెట్టింది.

# 5వేల కోట్లతో భారీ పెట్టుబడి..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో గృహోపకరణాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది, దీనికి మంత్రి లోకేష్ భూమిపూజ చేస్తారు. ఈ పరిశ్రమ ద్వారా రూ.5,001 కోట్ల పెట్టుబడులు, రెండు వేల ఉద్యోగాలు లభించనున్నాయి. రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తుండగా.. ప్రముఖ కంపెనీలు ఏపీకి తరలివస్తున్నాయి. ఇప్పటికే పలు సంస్థలు రాష్ట్రంలో అడుగుపెట్టగా, కొత్తగా మరికొన్ని రాబోతున్నాయి. తాజాగా ఏపీలో ప్రముఖ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ గృహోపకరణాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో మంత్రి లోకేష్ ఈ నెల 8న భూమిపూజ చేస్తారు. ఈ పరిశ్రమ ద్వారా ఆరేళ్లలో రూ.5,001 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.. రెండు వేల మందికి ఉపాధి లభిస్తుంది.

> తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో మంత్రి లోకేష్ ఈ నెల 8న భూమిపూజ చేస్తారు. ఈ పరిశ్రమ ద్వారా ఆరేళ్లలో రూ.5,001 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.. రెండు వేల మందికి ఉపాధి లభిస్తుంది.
>
> రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఎల్‌జీ కంపెనీ ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయనుంది. అలాగే రూ.839 కోట్లతో మరో ఐదు అనుబంధ యూనిట్లు కూడా రాబోతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఎల్‌జీ కంపెనీ ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయనుంది. అలాగే రూ.839 కోట్లతో మరో ఐదు అనుబంధ యూనిట్లు కూడా రాబోతున్నాయి. ఇప్పటికే శ్రీసిటీలో పలు కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. తాజాగా ఎల్‌జీ కూడా ఆ జాబితాలో చేరబోతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు స్నేహపూర్వక విధానాలను అమలు చేస్తోంది. రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తోంది.

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే దాదాపు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు, కొన్ని కంపెనీలు వచ్చాయని.. దీని ద్వారా 5,00,000 ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే టీసీఎస్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ ప్లాంట్లు రాష్ట్రానికి వచ్చాయి. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.65,000 కోట్ల పెట్టుబడితో 500 యూనిట్లు ఏర్పాటు చేయబోతోంది. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం ఆర్సెలార్ మిత్తల్, బీపీసీఎల్, ఎన్‌టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ వంటి పెద్ద కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. అలాగే ప్రభుత్వం ఐటీ కంపెనీలను కూడా రాష్ట్రానికి తీసుకొచ్చే పనిలో ఉంది. ఇప్పటికే టీసీఎస్ విశాఖపట్నం వచ్చేందుకు సిద్ధమైంది. ఇటీవల భూములు కూడా కేటాయించారు.. మరికొన్ని ఐటీ కంపెనీలు కూడా ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయి.

# వారిని అదుపులోకి తీసుకోవాలంటూ సీఎం ఆదేశాలు

తెలంగాణ: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అప్రమత్తత ప్రకటించారు. రాజకీయాలకు అతీతంగా యంత్రాంగం పనిచేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సర్వీసుల ఉద్యోగుల సెలవులు రద్దు చేసి, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలానే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం కేంద్ర ప్రభుత్వం.. ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దేశప్రజలంతా ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. దేశ భద్రత, ప్రజల సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్రం తరపున చేపట్టాల్సిన చర్యలపై సీఎం కీలక సూచనలు చేశారు. ఈ సమయంలో ప్రజలకు మనమంతా భారత సైన్యంతో ఉన్నామనే స్పష్టమైన సందేశం వెళ్లాలన్నారు. రాజకీయాలకు, పార్టీ లకు తావు లేకుండా మొత్తం యంత్రాంగం ఒక్కటిగా పని చేయాలని స్పష్టం చేశారు.



ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.

మంత్రులు, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షల్లో పాల్గొనాలని, విదేశీ పర్యటనలు తక్షణమే రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని మూడు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించాలని ఆదేశించారు.

**అలాంటి పని చేస్తే కఠిన చర్యలు..**

ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. అత్యవసర మెడిసిన్, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిలువలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. భద్రత పెంచండి:

ఆ సంస్థల వద్ద భద్రత పెంచండి..

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని శాంతిభద్రతలకు భంగం కలుగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. నగరంలో ఉన్న అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని సూచించారు.

హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలించారు.

# భూ నిర్వాసితులకు తీపి కబురు..

వేములవాడ: వేములవాడలో రోడ్డు విస్తరణ పనుల కోసం భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి రూ. 30 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కోసం రూ. 47.80 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. ఇతర జిల్లాల్లోనూ భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్ల విస్తరణ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో రహదారుల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతుండటం అభివృద్ధికి సంకేతం అయినప్పటికీ.. ఈ ప్రక్రియలో భూములు కోల్పోతున్న అనేక కుటుంబాలు నష్టపరిహారం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అయితే.. వేములవాడ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో అర్హులైన వారికి నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం కొంత ఊరట కలిగిస్తోంది.

వేములవాడ పట్టణంలోని మూలవాగు నుండి ప్రఖ్యాత శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులను ఆయన స్వయంగా పరిశీలించి.. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతాయని ఆయన తేల్చి చెప్పారు.

నష్టపరిహారం కింద రూ. 47 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని.. నిర్వాసితులందరికీ న్యాయమైన పరిహారం అందుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఆలయం వద్ద రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం సర్వే చేసి త్వరగా నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కూడా ఆదేశించారు.

315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలకు గాను ఇప్పటివరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తయిందని.. మిగిలినవి కూడా త్వరలో అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 12 ప్రకారం భూసేకరణకు పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు చట్టంపై అవగాహన పెంచుకుని వారంలోగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే నష్టపరిహారం అందజేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**వేములవాడ రాజన్న సేవలో ఎమ్మెల్సీ కవిత**

వేములవాడలో జరుగుతున్న ఈ తరహా చర్యలు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ భూములు కోల్పోతున్న వారికి ఒక ఆశాకిరణంలాంటివి. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల వల్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది, పట్టణాలు. గ్రామాల మధ్య అనుసంధానం పెరుగుతుంది.. ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. అయితే.. ఈ అభివృద్ధి ప్రక్రియలో తమ ఆస్తులు కోల్పోతున్న వారికి ప్రభుత్వం సకాలంలో న్యాయమైన నష్టపరిహారం అందించడం చాలా ముఖ్యం. వేములవాడలో ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను ఇతర జిల్లాలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భూములు కోల్పోయిన వారికి సరైన పునరావాసం కల్పించడం.. వారి జీవనోపాధికి భరోసా ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత.

రోడ్ల విస్తరణ వల్ల కలిగే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి.. ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.. రహదారి భద్రత మెరుగుపడుతుంది, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయి.. ఆ ప్రాంతాల అభివృద్ధికి ఇది దోహదం చేస్తుంది. భూములు కోల్పోతున్న వారికి నష్టం జరగకుండా, వారికి న్యాయమైన పరిహారం.. అవసరమైన సహాయం అందించడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

# సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడంటే..?



తెలంగాణ: గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల సందడి నెలకొంది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల గురించే చర్చలు జరుగుతున్నాయి. ఆశావహులు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొందరు ఆశావాహులు అయితే ప్రత్యేకంగా గ్రామాలకు మేనిఫెస్టోలు విడుదల చేస్తూ, గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి కీలక అప్డేట్ ఇచ్చారు.

తెలంగాణలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులకు పోటీ చేసే ఆశావహులు ఓటర్లను ఆకర్షించేందుకు ఇప్పటికే ప్రచారాలు మ్మెదలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవుల వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని ఆశగా చూస్తున్నారు. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని గతంలో పలువురు మంత్రులు కూడా చెప్పారు. అయితే తాజాగా.. స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక అప్డేట్ వచ్చింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జూన్ చివరి వారంలో నిర్వహిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మొదట జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఆ తర్వాత జూలై చివరి వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు.

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు..

ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే.. తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతుంది. అయితే ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది, తద్వారా న్యాయ సమీక్ష నుండి రక్షణ పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ బిల్లు ప్రస్తుతం గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రంలోని 540 మండలాల పరిధిలో ఉన్న 12,966 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే, 1,14,620 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# మాక్‌డ్రిల్ చేసేటప్పుడు.. ఫాలో కావాల్సిన సేఫ్టీ గైడ్ లైన్స్?



హైదరాబాద్: భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులపై అవగాహన కోసం నేడు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో సాయంత్రం 4:15 గంటలకు సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్, మౌలాలిలో డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. ఇందులో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొంటారు. మాక్ డ్రిల్ సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన సేఫ్టీ గైడ్ లైన్స్, ఏం చేయాలి? ఏం చేయొద్దనే విషయాలు ఓసారి తెలుసుకుందాం.

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఇవాళ తెల్లవారుజామున పాక్ ఆక్రమిత కశ్మీర్, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు చేశాయి. ఈ దాడుల్లో దాదాపు 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఇక భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో.. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఎలా స్పందిచాలనే దానిపై నేడు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

హైదరాబాద్ నగరంలోనూ 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో సాయంత్రం 4:15 గంటలకు నాలుగు కీలక ప్రాంతాల్లో డిఫెన్స్ మాక్ డ్రిల్ జరగనుంది. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీవో, మౌలాలిలోని ఎన్ఎఫ్‌సీ వద్ద ఈ డ్రిల్ ఉంటుంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఎస్‌డీఆర్ఎఫ్, వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు ఈ డ్రిల్‌లో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఎయిర్ రైడ్ డ్రిల్‌లో భాగంగా రెండు నిమిషాల పాటు సైరన్లు మెగనున్నాయి. ఇది కేవలం శిక్షణ కోసం మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు స్పష్టం చేశారు. కాగా, మాక్ డ్రిల్ సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అధికారులు వెల్లడించారు. అవేంటో ఓసారి చూద్దాం.

**ప్రజలకు సేఫ్టీ గైడ్ లైన్స్..**

1హైదరాబాద్ నగరంలో సాయంత్రం 4 గంటలకు రెండు నిమిషాల పాటు సైరన్లను మోగిస్తారు. 14.15 గంటలకు డ్రిల్ ప్రారంభం అవుతుంది. 1ఆ సమయంలో ప్రజలెవరూ ఆందోళన చెందొద్దు. 1ఎట్టి పరిస్థితుల్లోనూ బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. 1ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రదేశానికి చేరుకోవాలి. 1బయటకు కనిపించకుండా భూగర్భ ప్రాంతాలు, షెల్టర్లలో తలదాచుకోవాలి. 1టీవీ, ప్రభుత్వ యాప్‌ల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలి. 1ఎట్టి పరిస్థితుల్లోనూ పుకార్లను నమ్మకూడదు. 1ఒకవేళ బయట ఉంటే నేలపై పడుకుని తలను చేతులతో కప్పుకోవాలి. 1అధికారుల సూచనల ప్రకారం ఎత్తైన భవనాల్లోఉంటే ఎస్కలేటర్లు వాడకుండా మెట్ల ద్వారానే కిందికు దిగాలి. 1శత్రు దేశాలకు చెందిన యుద్ధ విమానాలకు కనబడకుండా ఉండటానికి లైట్లను ఆపివేయాలి. 1వీధి లైట్లు, భవనాల లైట్లు, ప్రకటనల లైట్లు అన్నీ ఆపివేయాలి. 1ఇళ్లలోని, కార్యాలయాలలోని కిటికీల కర్టన్లు మూసేయాలి. 1ఇంట్లో ఉంటే విద్యుత్ ఉపకరణాలు, గ్యాస్, స్టవ్ వంటి వాటిని ఆపివేయాలి. 1 ప్రమాదం తొలగిపోయిందని అధికారులు చెప్పేవరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలి.

# బ్యాగ్ మర్చిపోయి సికింద్రాబాద్‌లో దిగేసిన ప్రయాణికుడు..

తెలంగాణ: తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా రామాయంపేట మండలం దాయారాకు చెందిన రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు గుజరాత్ నుండి తిరిగి వస్తుండా.. సికింద్రాబాద్‌లో తన బ్యాగ్ మర్చిపోయాడు. దానిలో దుస్తులు, రూ. 3.13 లక్షల నగదు ఉన్నాయి. రాజమహేంద్రవరంలో జీఆర్పీ , ఆర్పీఎఫ్ సిబ్బంది ఆ బ్యాగును గుర్తించి.. ఆ బ్యాగ్‌లో ఆహ్వాన పత్రికలోని ఫోన్ నంబర్ ద్వారా అతనికి సమాచారం అందించారు. రమేష్ పటేల్ తన బ్యాగును తిరిగి పొందడంతో సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఘటనలో సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

భారతీయ రైల్వేలు కేవలం ప్రయాణ సాధనమే కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతుల కలయికకు వేదిక. నిత్యం లక్షలాది మంది రైళ్లలో తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు. అయితే.. ఈ ప్రయాణాల్లో కొన్నిసార్లు వస్తువులు లేదా బ్యాగ్స్ లాంటివి మర్చిపోవడాలు, పోగొట్టుకోవడాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా లగేజీ విషయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయినప్పటికీ.. పొరపాటున తమ విలువైన వస్తువులను రైళ్లలో వదిలి వెళ్లిన వారికి రైల్వే సిబ్బంది మానవత్వంతో సహాయం చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి.

తాజాగా తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లా రామాయంపేట మండలం దాయారాకు చెందిన రమేష్ పటేల్ అనే ప్రయాణికుడు తన కుటుంబ సభ్యులు.. బంధువులతో కలిసి గుజరాత్‌కు వెళ్లారు. తిరిగి వస్తుండగా అహ్మదాబాద్‌లో భావనగర్ టెర్మినల్-కాకినాడ పోర్టు రైలు ఎక్కారు. దురదృష్టవశాత్తూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగిపోతూ తన లగేజీ బ్యాగును రైలులోనే మర్చిపోయారు. ఆ బ్యాగులో దుస్తులతో పాటు రూ. 3,13,460 నగదు ఉంది. ఈ డబ్బు ఆయన తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచినట్లు తెలిపారు.

ఆదివారం మధ్యాహ్నం 3.55 గంటల సమయంలో ఆ రైలు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తర్వాత.. అక్కడి జీఆర్పీ (గవర్నమెంట్ రైల్వే పోలీస్) మరియు ఆర్పీఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్) సిబ్బంది సాధారణ తనిఖీలు చేస్తుండగా ఒక కోచ్‌లో ఆ లగేజీ బ్యాగ్ కనిపించింది. వారు వెంటనే బ్యాగును తెరిచి చూడగా అందులో నగదు.. దుస్తులు ఉండటం గమనించారు. వెంటనే స్పందించిన సిబ్బంది.. బ్యాగులో ఉన్న ఆహ్వాన పత్రికలో ఉన్న ఫోన్ నంబర్ల ఆధారంగా ప్రయాణికుడిని గుర్తించి సమాచారం అందించారు.

బాధిత ప్రయాణికుడు రమేష్ పటేల్ సోమవారం రాజమహేంద్రవరం జీఆర్పీ స్టేషన్‌కు చేరుకుని తన బ్యాగును క్షేమంగా తిరిగి పొందారు. తన కుమార్తె వివాహం కోసం దాచిన డబ్బు తిరిగి రావడంతో ఆయన ఆనందానికి అవధులు లేవు. ఈ ఘటనలో అప్రమత్తంగా వ్యవహరించిన జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బందిని జీఆర్పీ డీఎస్పీ జయరామ్ ప్రత్యేకంగా అభినందించారు. వారి నిజాయితీకి ప్రశంసించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ.. రైల్వే సిబ్బంది మానవతా దృక్పథానికి ఇది ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ప్రజలు రైలు ప్రయాణాలను ఎంచుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. సుదూర ప్రాంతాలకు చేరుకోవడానికి అనువైనదిగా ఈ రైలు ప్రయాణం ఉంటుంది. అంతేకాకుండా, రైల్వే శాఖ ప్రయాణికుల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ఇలాంటి ఘటనలు రైలు ప్రయా ణాలు సురక్షితమైనవనే భావనను మరింత బలపరుస్తాయి. అప్రమ త్తంగా ఉండటం ఎంత ముఖ్యమూ.. సిబ్బంది సహాయక స్వభావం కూడా ప్రయాణికులకు భరోసా కలిగిస్తుంది.

# స్ఫూర్తి కుటుంబం అద్భుత అవకాశం..

**యువతకు ఉచితంగా పవర్ బీఐ కోర్సు, దరఖాస్తు చేస్కోండి**

తెలంగాణ: ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, స్ఫూర్తి కుటుంబం తెలుగు రాష్ట్రాల యువత కోసం ఉచిత పవర్ బీఐ కోర్సును ఆన్‌లైన్‌లో అందిస్తోంది. ఆసక్తి గల అభ్యర్థులు డేటా అనాలిసిస్, విజువలైజేషన్‌ను ఇంటి నుంచే నేర్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్లు మే 8 నుండి 10 వరకు జరుగుతాయి, కోర్సు మే 11 నుండి ప్రతి ఆదివారం ఉదయం 6 నుండి 8 గంటల వరకు జరుగుతుంది.



**ఆన్‌లైన్ ద్వారా పవర్ బీఐ కోర్సును ఉచితంగా అందిస్తోంది. ఇంటి నుంచే డేటా అనాలిసిస్, విజువలైజేషన్‌ను నేర్చుకునే అవకాశాన్ని స్ఫూర్తి కుటుంబం కల్పిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో ఆసక్తి ఉన్నవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.**

ఆధ్యాత్మిక విశ్వ గురువు, ది సైంటిఫిక్ సెయింట్, పూర్ణ గురువులు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో.. స్ఫూర్తి కుటుంబం తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్ఫూర్తి కుటుంబం ఈ వేసవి కాలంలో యువత కోసం మరో అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.. ఆన్‌లైన్ ద్వారా పవర్ బీఐ కోర్సును ఉచితంగా అందిస్తోంది. ఇంటి నుంచే డేటా అనాలిసిస్, విజువలైజేషన్‌ను నేర్చుకునే అవకాశాన్ని స్ఫూర్తి కుటుంబం కల్పిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో ఆసక్తి ఉన్నవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఈ కోర్సు ప్రారంభమవుతుంది.. ప్రతి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తారు. ఈ కోర్సు కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వెంటనే ఆన్‌లైన్ లింక్ కేటాయిస్తారు.

# నగర శివారులో 15 ఎకరాల ఆక్రమణపై.. హైడ్రా పంజా..

తెలంగాణ: హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడానికి.. అక్రమ కట్టడా లను తొలగించడానికి ఏర్పాటైన హైడ్రా చేస్తున్న పనులను ప్రజలు ఎంతోగానో ప్రశంసిస్తున్నారు. తాజాగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామంలో హైడ్రా ఒక పెద్ద ఎత్తున ఆక్రమణను తొలగించింది. సర్వే నంబర్ 354లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. ఇందులో కేఎల్ యూనివర్సిటీ వారు ఆక్రమించిన 5 ఎకరాల భూమి కూడా ఉంది. వాస్తవానికి ఈ భూమిని రాజీవ్ స్వగృహ నిర్మాణాల కోసం 2009లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే నిర్మాణాలు చేపట్టకపోవడంతో స్థానిక నాయకులుగా చలామణి అవుతున్న కొందరు ఈ భూమిపై కన్నేశారు. ఎవరికి తోచిన విధంగా వారు ప్రహరీలు నిర్మించుకుని, షెడ్లు వేసి ఆక్రమణలకు పాల్పడ్డారు. దీంతో స్థానికులు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని ఎకరాల కొద్దీ ఆక్రమించుకుంటు న్నారని ఫిర్యాదు రావడంతో హైడ్రా అధికారులు వెంటనే స్పందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే చేసి అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించారు. అనంతరం నివేదికను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి అందజేశారు. రంగనాథ్ గారు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని .. వెంటనే ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారులు ఆక్రమణలను కూల్చివేసి అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అలాగే.. ఇది హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూమి అని పెద్ద బోర్డును కూడా ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి రావాలని నన్ను అడిగారు..

తెలంగాణ: అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాల్లో ఊహించిన పరిణామాలు చోటు చేసుకున్నాయి. పదేళ్లు అధికారంలో కొనసాగిన బీఆర్ఎస్ ఓటమి పాలు కాగా.. కాంగ్రెస్ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. అయితే కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన కొద్ది రోజులకే పలువు రు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరుకు న్నారు. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. ఈ నేపథ్యంలో పార్టీ మార్పుపై తాజాగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. . అయితే తాను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అందుకే ఆఫర్ తిరస్కరించినట్లు సంజయ్ వెల్లడించారు. కోరుట్లలో జరిగిన ఓ అధికారిక సమావేశంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'రాజకీయాలతో బతికేందుకు రాలేదు. రాజకీయాలతో ప్రజలకు సేవ చేసేందుకు వచ్చాం. చాలా మందికి రాజకీయాలంటే కమీషన్లు ఇచ్చుడు.. పైసలు తీసుకునుడు. నేను అలా కాదు. డాక్టర్ సంజయ్‌ను కొనలేరు. చాలా మంది నాయకులు పార్టీలు మారారు. పక్కనే ఉన్న జగిత్యాల ఎమ్మెల్యే కూడా పార్టీ మారిండు. అట్ల చాలా మంది మారిన్రు. నన్ను కూడా మారాలని అడ గిన్రు. అప్పుడు నేనన్నా.. డాక్టర్ సంజయ్‌ను కొనాలంటే వాళ్ల బాబులు, తాతలు రావాలని చెప్పిన. అది నా ధైర్యం. ఎందుకంటే నిజాయితీగా బతుకుతా కాబట్టి. వంద మంది ప్రాణాలు కాపాడినోన్ని. పిచ్చి రాజకీయాలు, చిల్లర రాజకీయాలు నేను చేయను. భవిష్యత్తులో చేయబోను. ఆ నాయకుడ్ని.. ఈ నాయకుడ్ని తిట్టి బతక. నేను మంచో డ్నా.. చెడ్డోన్నా.. నా గురించే చెప్పుకుంటా. వందకు వంద శాతం నాకు కావాల్సింది నా ప్రజలు బాగుండాలి.' అని ఎమ్మెల్యే సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవ హారంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే కొందరు పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు ప్లేటు మార్చారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని.. పార్టీ ఫిరాయింపు ఆరోపణల్లో వాస్తవం లేదని అఫిడవిట్లు దాఖలు చేశారు.

# గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ లావణ్య



మెగా ఇంట్లో మళ్లీ ఆనందం వెల్లివిరేసే సమయం ఆసన్నమైంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తాజాగా గుడ్ న్యూస్‌ను షేర్ చేశారు. వీరిద్దరికీ రెండేళ్ల క్రితం పెళ్లి అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నారు. మరి లావణ్య ఇలా గుడ్ న్యూస్ ప్రకటించడంతో అభిమానులు సంతోషంలో మునిగి తేలుతున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి కూడా విషెస్ వెల్లువెత్తుతున్నాయి.

మెగా ఫ్యామిలీలో మళ్లీ ఆనందం వెల్లువెత్తబోతోంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్ తాజాగా ఓ గుడ్ న్యూస్ చేశారు. ఇక తాను ప్రెగ్నెంట్ అంటూ లావణ్య త్రిపాఠి షేర్ చేసిన పోస్టుకి సెలెబ్రిటీలు స్పందిస్తున్నారు. అల్లు స్నేహా రెడ్డి, రీతా వర్మ, బెల్లంకొండ శ్రీనివాస్, రకుల్ ప్రీత్ ఇలా అందరూ కంగ్రాట్స్ చెబుతున్నారు. లావణ్య, వరుణ్ తేజ్‌లకు 2023లో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఈ విషయం మీద వార్తలు వస్తూనే ఉన్నాయి. గుడ్ న్యూస్ చెప్పబోతోన్న లావణ్య త్రిపాఠి, తండ్రి కాబోతోన్న వరుణ్ తేజ్ అంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు ఈ జంట ఇలా ఈ గుడ్ న్యూస్‌ను అధికారికంగా ప్రకటించేసింది. ఇక మెగా ఫ్యామిలీలోకి మరో బిడ్డ రాబోతోంది. నాగబాబు తాత కాబోతోన్నాడు. ఈ గుడ్ న్యూస్ మీద టాలీవుడ్ సెలెబ్రిటీలంతా రియాక్ట్ అవుతున్నారు. సమంత, సుధీర్ బాబు, సుశాంత్, డింపుల్ హయతి వంటి వారంతా కూడా రియాక్ట్ అవుతున్నారు. అంతా కంగ్రాట్స్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇక మెగా ఫ్యామిలీ ఇంట్లో మళ్లీ కేరింతలు వినిపించే సమయం అతి దగ్గర్లో ఉంది. క్లీంకారతో ఆడుకునేందుకు ఓ చిట్టి తమ్ముడో, చెల్లో రాబోతోందన్న మాట.

వరుణ్ తేజ్ పెళ్లి తరువాత చేసిన సినిమా వర్కౌట్ కాలేదు. మట్కా వచ్చి దారుణంగా దెబ్బ తిన్నాడు. రూట్స్ అంటూ మాట్లాడి బన్నీ ఫ్యాన్స్ చేతిలో బుక్కయ్యాడు. వరుణ్ తేజ్ ఇప్పుడు ఓ హిట్టు కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసలు వరుణ్ తేజ్ ఖాతాలో హిట్టు పడి చాలా కాలమే అవుతోంది. ఇక లావణ్య త్రిపాఠి అయితే ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. మరి ఆమె ఆల్రెడీ సతీ లీలావతి అనే ఓ మూవీని చేస్తోంది. ఆ చిత్రానికి సంబంధించిన షూటింగ్ చాలా వేగంగానే జరుగుతూ వచ్చింది. మరి ఇప్పుడు ఈ ప్రాజెక్టును లావణ్య మధ్యలో వదిలేస్తుందా? లేదంటే ఆల్రెడీ షూటింగ్ ఫినిష్ అయిందా? అన్నది తెలియాల్సి ఉంది. మిస్టర్, ఘాజీ అంటూ వరుసగా చిత్రాలు చేసిన తరువాత వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం చివరకు ప్రేమగా మారి.. పెళ్లి వరకు దారి తీసిన సంగతి తెలిసిందే.

# తిరిగి వచ్చిన మ్యాన్ ఆఫ్ మాసెస్



ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబోలో పవర్ ఫుల్ మాస్ ఎంటర్టైనర్ రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ ఉంటుందని సమాచారం. ఇప్పటికే షూటింగ్‌ను స్టార్ట్ చేశాడు ప్రశాంత్ నీల్. రీసెంట్ గానే ఎన్టీఆర్ సెట్స్‌లోకి జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి కోసం ఎన్టీఆర్ తన లుక్ పూర్తిగా మార్చుకున్న సంగతి తెలిసిందే. పూర్తిగా బక్క చిక్కినట్టుగా స్లిమ్ లుక్‌లోకి మారిపోయాడు. ఇక ఎన్టీఆర్ ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్‌ను ఫినిష్ చేసుకున్నాడని సమాచారం. దీంతో వెంటనే హైదరాబాద్‌కు ఎన్టీఆర్ వచ్చేశాడు. ఎయిర్ పోర్టులో ఎన్టీఆర్ ఇలా కనిపించడంతో అలా కెమెరాలు క్లిక్‌మనిపించాయి.. ఆ ఫోటోలు వెంటనే నెట్టింట్లో వైరల్ కాసాగాయి. ఇక ఈ సమ్మర్‌లో ఫ్యామిలీతోనే ఎన్టీఆర్ ఉండబోతోన్నాడని టాక్.

లఎన్టీఆర్ అసలే దేవర తరువాత చాలా టైం తీసుకున్నాడు. కాస్త నిదానంగానే సినిమాల్ని మొదలు పెట్టాడు. దేవరకు మిక్స్ టాక్ వచ్చినా కూడా కలెక్షన్లలో మాత్రం అదరగొట్టేసింది. 500 కోట్ల క్లబ్బులో దేవర జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఇక దేవర మూవీ తరువాత ఎన్టీఆర్ కాస్త గ్యాప్ తీసుకున్నాడు. అంత లోపు ప్రశాంత్ నీల్ ప్రీ ప్రొడక్షన్ పనుల్ని చూసుకున్నాడు. ఆ గ్యాప్‌లోనే దేవర జపాన్ ప్రమోషన్స్‌ను ఎన్టీఆర్ చేసుకుని వచ్చాడు.దేవర ప్రమోషన్స్‌లో బయటకు రాని ఎన్టీఆర్.. మ్యాడ్ 2, అర్జున్ సన్ ఆఫ్ వైజయంతీ కోసం బయటకు వచ్చాడు. ఇక మ్యాడ్ 2 ఈవెంట్లో ఎన్టీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన స్పీచులు ఎంతగానో వైరల్ అయ్యాయి. అప్పటి వరకు దేవర 2 మీద చాలా మందికి అనుమానాలు ఉండేవి. దేవర 2 కచ్చితంగా వస్తుందని ఎన్టీఆర్ బల్లగుద్ది మరీ చెప్పాడు. అయితే ఇప్పుడు మాత్రం వార్ 2, ప్రశాంత్ నీల్ ప్రాజెక్టుల్ని ఫినిష్ చేయాల్సి ఉందని అన్నాడు.

ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ తరువాత నెల్సన్‌తో ప్రాజెక్ట్ ఉంటుందని తెలుస్తోంది. ఇవన్నీ పూర్తి అయిన తరువాతే కొరటాల శివతో దేవర 2 మూవీని ఎన్టీఆర్ చేస్తాడు. ఇక ఈ ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించిన ఇతర క్యాస్టింగ్ వివరాలు అయితే బయటకు రావడం లేదు. హీరోయిన్, విలన్, ఇతర తారాగణం వంటి వాటిపై చిత్రయూనిట్ ఇంత వరకు అధికారికంగా ప్రకటనలు చేయడం లేదు. రవి బస్రూర్ మాత్రం ఇప్పటికే ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ గురించి హైప్ ఎక్కించేశాడు. ఈ చిత్రానికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉందని అందరికీ తెలిసిందే. మరి ఆ విషయాన్ని కూడా టీం ఇంకా కన్ఫామ్ చేయడం లేదు. చూస్తుంటే తారక్ బర్త్ డే (మే 20) సందర్భంగా చాలానే సర్ ప్రైజ్‌లు ఉండేలా కనిపిస్తోంది. వార్ 2, నీల్ ప్రాజెక్ట్ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్లు వస్తాయేమో చూడాలి.

# సీన్‌లోకి సాయి కుమార్.. నిజమేనంటూ కృష్ణవంశీ క్లారిటీ





క్రియేటివ్ డైరెక్టర్‌గా పేరొందిన కృష్ణవంశీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గులాబీ, నిన్నే పెళ్లాడతా, మురారి, ఖడ్గం, అంతఃపురం, చందమామ, శ్రీఆంజనేయం, రాఖీ, సింధూరం వంటి సినిమాలు ఆయనలోని క్రియేటివీకి నిదర్శనంగా నిలుస్తాయి. ముఖ్యంగా 1998లో వచ్చిన 'అంతఃపురం' సినిమా కృష్ణవంశీ క్రేజ్‌ని పదింతలు చేసింది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా సృష్టించిన రికార్డులు అన్నీఇన్నీ కావు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమాని 2003 లో షారుఖ్ ఖాన్, కరిష్మా కపూర్ ముఖ్య పాత్రల్లో శక్తి: ది పవర్ అనే పేరుతో హిందీలో రీమేక్ ఛేశారు. ప్రకాశ్‌రాజ్, సాయికుమార్, సౌందర్య, జగపతిబాబులకు ఈ మూవీ ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. ఇళయరాజా అందించిన సంగీతం మూవీని మరోస్థాయికి తీసుకెళ్లింది.

తాజాగా ఈ సినిమా క్లిప్పింగ్‌ని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన 'బాలు సామాన్యుడు' అనే ఓ నెటిజన్.. 'అంత:పురం' విశేషాలను పంచుకున్నాడు. అది ఆయన మాటల్లోనే ' అంత:పురం' ఈ సినిమాని డిజిటల్ మిక్సింగ్ చేసి మరలా రిలిజ్ చేయండయ్యా.. మహా ప్రభు.. కొన్నిసార్లు సినిమా ప్రేమికుడైన నాలాంటి వాళ్లు కోపం కట్టలు తెంచుకోని అంటే గింటే వాళ్లనీ వీళ్లనీ కాదు..

మా క్రిష్ణ వంశీ గారినే అనాలి.. ఈ మనిషి తిన్నగా ఉండకుండా.. అమ్మ, నాన్న, అక్క, చెల్లి, తమ్ముడు, బాబాయ్, పిన్ని, బావ, బామ్మర్ది, వదిన, మరదలు ఇలా ఉమ్మడి కుటుంబాలలో ఉండే అన్ని రకాల హ్యూమన్ ఏమోషన్స్‌ని 90ల్లో పుట్టిన నా లాంటి వాళ్ల మెదళ్ళలోకి చోప్పించేసారు. దాంతో ఈ కమర్షియల్ ఫోన్ పే, గులాబ్ జామ్ పే లాంటి పూర్ హ్యూమన్ ఏమోషన్స్ జమానాలో ఇమడలేక, స్వతహాగా వచ్చిన ఏమోషన్స్ కి దూరం కాలేక నరకం చూస్తున్నాం.. ఏమోషనల్ అయిన ప్రతిసారి మిమ్మల్నే తిట్టుకుంటా వంశీ గారు...

మీకో విషయం తెలుసా.. ఈ సినిమాలో సాయికుమార్ గారి పాత్రకి మొదట రోజా ఫేమ్ అరవింద్ స్వామి గారిని సంప్రదిస్తే నో చెప్పారట.. అది నిజమేనా?.. పాకం గారి తేనెలో పడ్డట్లు అద్భుతమైన క్యారక్టర్ మా సాయికుమార్ గారిని వరించింది అనేది ఎంత వరకూ వాస్తవం..? ఈ ప్రశ్నలకు మీరే జవాబు చెప్పాలి' అంటూ కృష్ణవంశీని ట్యాగ్ చేసి అడిగాడు. దానికి స్పందించిన కృష్ణవంశీ 'కరెక్ట్ అండీ' అంటూ దండం పెడుతున్నట్లు సింబల్ యాడ్ చేస్తూ రిప్లయ్ ఇచ్చారు. దీన్ని బట్టి అరవింద స్వామి మంచి రోల్‌ని మిస్ చేసుకున్నాడనే చెప్పాలి. 'అంత:పురం' సినిమాలో ఓ విశేషం ఉంటుంది. ఇందులో సాయికుమార్, సౌందర్య మధ్య సముద్రంలో ఓ రొమాంటిక్ సాంగ్ ఉంటుంది. 'అసలేం గుర్తుకురాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా.. అంటూ సింగర్ చిత్ర ఆలపించిన ఎవర్‌గ్రీన్ సాంగ్‌లో సౌందర్య చీర రంగులు మారుతూ ఉంటుంది. అప్పట్లో ఆ సాంగ్ ప్రేక్షకులకు భలేగా అనిపించింది. ఈ విషయాన్ని ఇటీవల ఓ నెటిజన్ కృష్ణవంశీని అడిగారు. 'ఈ చీర రంగులు మార్చే కాన్సెప్ట్ భలేగా చాలా కొత్తగా ఉంది. ఈ ఐడియా మీకు ఎలా వచ్చింది సార్?' అని నెటిజన్ అడగ్గా... ఇందుకు ఆయన స్పందిస్తూ.. అది తమ క్రియేటివిటీ కాదని, మూవీ రిలీజ్ తర్వాత జెమిని టీవీ ఎడిటర్ దాన్ని అలా ఎడిట్ చేశాడని చెప్పారు.

# విజయ్‌కి వీరమల్లు టెన్షన్!



సరైన హిట్ లేని రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకి 'కింగ్‌డమ్' మూవీ చాలా కీలకంగా మారింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి డైరెక్టర్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లు జోరందుకున్నాయి. అయితే ఇప్పుడు ఈ సినిమాని పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా టెన్షన్ పడుతోంది. ఎందుకంటే ఆరోజే 'వీరమల్లు ' కూడా రిలీజ్ కానుందని టాక్ వినిపిస్తోంది. దీంతో 'కింగ్?డమ్' చిత్ర బృందం, విజయ్ ఫ్యాన్స్ డైలమాలో పడ్డారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లో బిగ్గెస్ట్ పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోంది 'హరిహర వీరమల్లు'. మార్చిలోనే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని 'మే 9'న విడుదల చేయనున్నట్లు గత నెలలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో తమ 'కింగ్‌డమ్' మూవీని మే 30న తీసుకొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ప్రకటించారు. అయితే పవన్ కళ్యాణ్ షూట్ పెండింగ్ ఉండటం, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తికాకపోవడంతో 'హరిహర వీరమల్లు' రిలీజ్‌పై మేకర్స్ ఎటూ తేల్చుకోలేకపోయారు. మే 9కి ఇంకా మూడు రోజులే ఉండటంతో ఈ మూవీ రిలీజ్ కష్టం అన్నది ఫిక్స్ అయిపోయింది. తాజాగా పవన్ కళ్యాణ్ తాజాగా సెట్‌లోకి అడుగుపెట్టడంతో 'వీరమల్లు' మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చింది.

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల తేదీని దృష్టిలో ఉంచుకుని, విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' చిత్రం వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ నెల 30న విడుదల కావాల్సిన కింగ్‌డమ్.. అదే సమయానికి హరిహర వీరమల్లు రిలీజ్ అవుతుందన్న వార్తలతో బరిలోకి దిగడంపై ఆలోచనలో పడినట్లు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి కొంతకాలంగా

# వాళ్లు ఏం చెప్తే అది చేస్తా



'రాబిన్‌హుడ్' సినిమాలో ఐటెం సాంగ్‌పై చెలరేగిన వివాదంపై నటి కేతికా శర్మ ఎట్టకేలకు స్పందించింది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని తన కోరికని.. అందులో భాగంగానే ఐటెం సాంగ్ చేశానని చెప్పింది. నటనలో గ్లామర్ కూడా ఓ భాగమేనని.. దాన్ని తప్పుగా చూడొద్దని చెప్పింది. కథలో అవకాశం ఉంది కాబట్టే ఐటెం సాంగ్ ఒప్పుకున్నానని... డైరెక్టర్ ఏది చెబితే అది చేయడమే తన పని అని స్పష్టం చేసింది. తాజాగా 'సింగిల్' మూవీ ప్రమోషన్లో పాల్గొన్న కేతికా శర్మ ఆ వివాదం గురించి స్పందించింది.

పూరి జగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరీ 'రొమాంటిక్' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది ఢిల్లీ బ్యూటీ కేతికా శర్మ. ఆ మూవీలో ఆమెకు గ్లామర్ పరంగా మంచి మార్కులే పడినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత నాగశౌర్యతో 'లక్ష్య', వైష్ణవ్ తేజ్‌తో 'రంగ రంగ వైభవంగా', సాయిధరమ్ తేజ్ పక్కన 'బ్రో' మూవీస్‌లో నటించినా ఒక్కటి కూడా హిట్ కాకపోవడంతో అన్‌లక్కీ గర్ల్‌గా మారిపోయింది. టాలీవుడ్‌లో నాలుగేళ్లుగా హిట్టు కోసం దండయాత్ర చేస్తోన్న కేతిక... ఐటెమ్ గర్ల్‌గా మారినా లక్ కలిసిరాలేదు. 'రాబిన్‌హుడ్' మూవీలో'అదిదా సర్‌ప్రైజు' అంటూ అందచందాలతో రెచ్చిపోయినా ఆ సినిమా డిజాస్టర్ కావడంతో ఆమెను పట్టించుకున్నవారే లేరు. అయితే ఆమె వేసిన హుక్ స్టెప్పులు మాత్రం వివాదాస్పదమయ్యాయి.

ఆ సాంగ్‌లో కేతిక స్టెప్పులు అసభ్యకరంగా ఉన్నాయని డ్యాన్స్ కంపోజ్ చేసి శేఖర్ మాస్టర్, మూవీ యూనిట్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వివాదాన్ని మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని మేకర్స్‌కి నోటీసులు జారీచేయడంతో ఆ స్టెప్పుని తొలగించారు. ప్రస్తుతం 'సింగిల్' మూవీ ప్రమోషన్లో ఉన్న కేతికా శర్మని ఆ పాట వివాదం గురించి మీడియా ప్రశ్నించగా సమాధానం ఇచ్చింది. 'స్టెప్పుల సంగతి నాకు తెలీదు. డైరెక్టర్ చెప్పినట్లు చేయడమే నా పని. నేను డైరెక్టర్ల నటిని. షూటింగ్‌లో వాళ్లకి కంప్లీట్‌గా సరెండర్ అయిపోతా. వాళ్లు చెప్పింది చేయడం తప్ప నేను పెద్దగా ఏదీ ఆలోచించను. సినిమా నచ్చితే ప్రేక్షకులు ఎంత ఎంజాయ్ చేస్తారో.. నచ్చకపోతే అంతకంటే ఎక్కువ విమర్శిస్తారని నాకు తెలుసు. ఆ ఐటెం సాంగ్‌కి వచ్చిన మిక్స్‌డ్ రెస్పాన్స్, వివాదం గురించి నాకు కూడా అవగాహన ఉంది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని నా కోరిక. ప్రత్యేక గీతాల్లో నటించడం తప్పేమీ కాదు. అది కూడా కథలో భాగమే. గ్లామర్ అనేది తప్పుగా చూడకూడదు. అది కూడా నటనలో ఒక భాగమే. ఆ స్టెప్పుపై నాకు మొదట్లో డౌట్ వచ్చింది కానీ డైరెక్టర్ చెప్పడంతో ఒప్పుకున్నాను' చెప్పుకొచ్చింది కేతికా శర్మ.

# 'రెట్రో' చూసి అభినందించిన రజనీ..



సూర్య రెట్రో మూవీతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అయితే రాబట్టుకోలేకపోయాడు. అటు తమిళం లోనూ ప్రభావం చూపించడం లేదు. తెలుగులో అయితే మరీ దారుణంగా పరిస్థితి ఉంది. హిట్ 3 హవాలో రెట్రో కొట్టుకుపోయింది. ఇక తమిళంలో అయినా స్టడీగా వసూళ్లను సాధిస్తుందని అనుకుంటే.. చెప్పుకునే స్థాయిలో కూడా రావడం లేదనిపిస్తోంది. సూర్య రెట్రోకి తమిళంలో డే వన్ 17 కోట్లకు వచ్చాయని అన్నారు. మొత్తంగా చూసుకుంటే 45 కోట్ల ఓపెనింగ్స్ వచ్చాయని ప్రకటించారు. కానీ ఇంత వరకు మళ్లీ కలెక్షన్లకు సంబంధించిన అప్డేట్ ఇవ్వలేదు.

రెట్రో మూవీని అంతా డిజాస్టర్ అని చెప్పేస్తున్నారు. ఆల్రెడీ సోషల్ మీడియాలో అయితే రెట్రో ఓ డిజాస్టర్ అనే ట్రెండ్ నడిచేసింది. కార్తిక్ సుబ్బరాజ్‌కు ఇక అవకాశాలు ఇచ్చి కూడా వృథానే అని అంటున్నారు. ఎన్ని సార్లు ఛాన్స్ ఇచ్చినా కూడా తనని తాను ప్రూవ్ చేసుకోలేకపోతోన్నాడని, కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోతోన్నాడని చెబుతున్నారు. ఇక సూర్య అయితే తన పడిన కష్టానికి ఈ మధ్య సరైన ఫలితం రావడం లేదు. ఓటీటీలో మాత్రం సూర్యకు కరోనా టైంలో మంచి క్రేజ్ ఏర్పడింది. జై భీం, ఆకాశం నీ హద్దురా అంటూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ తరువాత థియేటర్లోకి తీసుకు వచ్చిన ప్రతీ చిత్రం డిజాస్టర్ అవుతూనే ఉంది. ఇప్పుడు ఈ రెట్రో సైతం బెడిసి కొట్టేసిందని చెప్పుకోవచ్చు. చివరగా కంగువా అంటూ కోలీవుడ్‌ను పెద్ద దెబ్బ కొట్టేశారు. ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు రెట్రో అంటూ సూర్య మరోసారి అభిమానుల్ని నిరాశపర్చాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,